ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 10 మార్చి , 2026 | పేజీలు : 08

ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురు మృతి..

ఇద్దరు కొడుకులు, తల్లి మృతి

భువనగిరి మండలం వడపర్తి వద్ద ఘటన

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి శివారులో సోమవారం ఘోరమైన విషాదకర ఘటన చోటుచేసుకుంది. భువనగిరి జగదేవపూర్ ప్రధాన రహదారి వడపర్తి శివారులో డీసీఎం వాహనం ఆటోను ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. భువనగిరి మండలానికి చెందిన తిమ్మాపురానికి చెందిన డొంకెన నరేష్ అక్కడికక్కడే మృతి చెందగా, సురేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన కేతమ్మను హైదరాబాదు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. అయితే మృతి చెందిన వారిలో ఇద్దరు అన్నదమ్ములు తల్లి ఉండడంతో గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కళలను, కళాకారులను ప్రోత్సహించాలి

శాసనమండలి చైర్మన్ గుత్తా

అట్టహాసంసగా ప్రారంభమైన జాతీయ స్థాయి నాటక పోటీలు

అలరించిన పద్యనాటకం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కళలను, కళాకారులను పోత్రహించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, పట్టణ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నందిని అవార్డ్స్2026 పేరుతో నిర్వహిస్తున్న పద్య, సాంఘీటక నాటక పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చరిత్రను, ఇతివృత్తాను కళ్లకు కట్టినట్లు ప్రదర్శిస్తూ, సమాజాన్ని ప్రభావితం చేసేందుకు కళాకారులు పడుతున్న శ్రమ గొప్పదన్నారు. వ్యయ ప్రయాసలకోర్చుతూ జాతీయస్థాయి నాటక పోటీలను నిర్వహించడం కళాభిమానమేనని, వారిని అన్ని విధాల ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి హాజరైన సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాట్లాడుతూ నాటకోత్సవాల్లో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలలకు చెందిన కళాకారులు పట్టణానికి తరలిరావడం హర్షణీయమని అన్నారు. సభకు హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాటకోత్సవాలతో పట్టణంలో ప్రత్యేక సందడి నెలకొందన్నారు. కళాకారులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఏటేటా కళా ఉత్సవాలు నిర్వహిస్తున్న పట్టణ కళా కేంద్రం బృందం సేవలు ఆదర్శనీయమన్నారు. ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యధికంగా ఉన్న కళాకారులను దృష్టిలో పెట్టుకోని తన హయాంలోనే కళాభారతి నిర్మాణం అనుమతి మంజూరు చేయించాలన్నారు. ఆడిటోరియంలో అసంపూర్తి పనులు త్వరితగతిన పూర్తి చేస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మహబూబ్‌నగర్ జడ్చర్ల నవజ్యోతి కళామండలి బృందం ప్రదర్శించిన కళ్యాణ మండోదరి పద్యనాటిక ప్రేక్షకులను మైమరిపింప చేసింది. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గణవేణి శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలు, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీషనవీన్‌లు పలు ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులను పరిచయం చేసుకోని స్వాగతం పలికారు. కార్యక్రమంలో పట్టణ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రాంచందర్‌రావు, కార్యక్రమ అధ్యక్షుడు పరిమి రామావతారం, ప్రధాన కార్యదర్శులు పులి కృష్ణమూర్తి, కోశాధికారులు పీవి.లక్ష్మీ నారాయణశర్మ, మామిడాల ఉపేందర్, తడకమళ్ల రామరంగారావు, బాబురావు, ఆంజనేయశర్మ, రోషయ్య పాల్గొన్నారు.

దేవరకొండను మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

అవినీతికి అస్కారం లేకుండా ప్రజలకు అద్భుత పాలన అందించాలి: ఎమ్మెల్యే బాలునాయక్

ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ మున్సిపాలిటి మొదటి పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమిషనర్‌తో కలిసి దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. ఈసమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీలకు అతీతంగా దేవరకొండ మున్సిపాలిటి అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. దేవరకొండను మోడల్ మున్సిపాలిటిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేయాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎంఎల్‌ఏ స్పష్టం చేశారు. అండర్ డ్రైనేజి సమస్యలు, అంతర్గత రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తూ చర్యలు చేపట్టాలని తెలిపారు. పట్టణ అభివృద్ధి పనుల్లో నా ణ్యత లోపించకుండా, జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, వాటి పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జూవేరియా తబస్సుం, ఏఈ రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పెరుమళ్ల ఆసుపత్రిలో వైద్య నిర్లక్ష్యం రోగి మృతి

కుటుంబ సభ్యుల ఆందోళన

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లా కేంద్రంలోని అన్సారి కాలనీ బొట్టు గూడాలో ఉన్న పెరుమాళ్ళ హాస్పిటల్ లో పెరుమళ్ల ప్రైవేట్ ఆసుపత్రి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఒక కుటుంబానికి విషాదం కలిగిన ఘటన సోమవారం చర్చనీయాంశంగా మారింది.బంధువులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన రైతు దాసరి నాగయ్య(40) మూడు రోజుల క్రితం జ్వరం కారణంగా పెరుమళ్ల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంద డానికి తీసుకెళ్లారు.వైద్యులు పరీక్షలు నిర్వహించి జ్వరం వచ్చినట్టుగా నిర్ధారిం చారు వైద్య సేవలు కోసం హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకొని చికిత్స నిర్వహిం చారు.ఈ క్రమంలో మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడం లేదంటూ డయాలసిస్ చేయాలని బంధువులకు తెలిపినట్లు తెలిపారు. కానీ నాగయ్య మృతుడు నాగయ్య మృతి చెందింది విషయాన్ని దాచిపెట్టి మెరుగైన వైద్యశాల కోసం హైదరాబాద్‌కు తీసుకువెళ్లాలని డాక్టర్ అక్కడ నుండి పరారయ్యాడని తెలిపారు.ఇది గమనించిన గత నాలుగు రోజులు వైద్య ఖర్చులు 6లక్షలు అయినాయని ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై వైద్యులను నిలదీయడంతో హాస్పటల్ సిబ్బంది వైద్యులు కలిసి మాపై దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో బంధువులు గ్రామస్తులు ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు మృతుని బంధువులకు నచ్చజెప్పి ఆందోళన కార్యక్రమాన్ని విరమింపజేశారు.మృతుని కారణాలు తెలియాల్సి ఉంది. మృతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

తేర్యాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తా

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ప్రజాపక్షం/మోటకొండూరు : తేర్యాల గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన ఆదివారం రాత్రి మోటకొండూర్ మండలంలోని తేర్యాల బస్టాండ్ ఆవరణంలో మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, సర్పంచ్ మంత్రి లత స్వామిలతో కలిసి చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంను ఆంగ్లేయులు, మొగళులు పరిపాలిస్తున్న సమయంలో పరమత సామరస్యాన్ని కాపాడిన గొప్ప మహరాజు చత్రపతి శివాజి అని అన్నారు. వారం రోజులలో రైతులకు కాలువల ద్వారా సాగునీరు అందిస్తామని తెలిపారు ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూ రు చేయిస్తానని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి 20 లక్షల నిధులు మంజూరు చేయించి నట్లు, సిసి రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తేర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి సికిందర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది భూరెడ్డి మదుసూదన్ రెడ్డి, జనగాం మున్సిపల్ కార్పోరేటర్ మంత్రి సుమలత శ్రీ శైలం, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు చర్యలు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, వివిధ శాఖలలో చాలాకాలం పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలన్నారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్‌లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. కలెక్టరేట్‌లోని ప్రతి కార్యాలయం సందర్శిస్తానని ఫైల్స్ సరిగా లేకపోయినా, శుభ్రంగా ఉండని కార్యాలయాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 83 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్, సంక్షేమ అధికారులు నర్సింహారావు, నరసింహ, శంకర్ పాల్గొన్నారు.

అరవింద్ రెడ్డి జన్మదినం

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : సమాజ శ్రేయస్సు కోసం బ్రీత్ మౌంటెన్ రీట్రీట్ వ్యవస్థాపకులు పులసాని అరవింద్ రెడ్డి హిమాలయాల్లో తపస్సు నిర్వహిస్తున్నారని ప్రాజెక్టు మేనేజర్ ఎండి సలాం ఆజాద్ తెలిపారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ(గన్నేర్ల)లో బ్రీత్ మౌంటన్ రీట్రీట్‌లో అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ సలాం ఆజాద్ మాట్లాడుతూ అరవింద్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఇలాగే జీవించాలని ఆయన జన్మదినం సందర్భంగా బాలలకు స్వీట్ తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

పిల్లలకు అన్నప్రాసన

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి మండలం శివారెడ్డి గూడెం గ్రామంలో సోమవారం ఆ గ్రామ సర్పంచ్ బొక్క మల్లారెడ్డి ఉప సర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్‌లు అంగన్వాడి కేంద్రం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడి సిబ్బంది గ్రామ సెక్రెటరీ ఆశా వర్కర్లు కాంగ్రెస్ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

ప్రజాపక్షం/అడ్డగూడూరు : మండలంలోని కోటమర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మరియు లక్ష్మీ దేవికాల్వలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తరగతులను బోధించారు. విద్యార్థి దశ నుంచే వివిధ ఉన్నత పదవుల్లో ఉండే బాధ్యతలు, విధులు, సాధకబాధకాలు తెలుసుకునేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాపక్షం/మునగాల: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామ శ్రీనివాసనగర్ కాలనీ వద్ద ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్న వారు నెపాల్‌కు చెందిన వ్యక్తి అందులో పనిచేస్తుండగా తన కుమారిడిని చూసేందుకు వచ్చిన ఆ వ్యక్తి హైద్రాబాద్ వెళ్లేందుకు నేపాల్‌కు చెందిన కరన్ (43) కుమారిడితో కలిసి రోడ్డు వద్ద వేచిఉండగా విజయవాడ నుండి హైద్రాబాద్ వెళ్తున్న ఓ గుర్తు తెలియని వాహనం అతన్ని బలంగా ఢీకొట్టడంతో బలమైన గాయాలు అయ్యాయి. దీంతో 108 వాహనంలో కోదాడకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. కరణ్ కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ముస్లిం సోదరులకు అండగా 'బీర్ల ఫౌండేషన్'

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని యాదగిరిగుట్ట పట్టణంలోని ముస్లిం కుటుంబాల్లో బీర్ల ఫౌండేషన్ ఆనందాన్ని నింపింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనితలు సోమవారం పట్టణంలోని ముస్లిం సోదరులకు 'రంజాన్ తోఫా' కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిలువుటద్దమని కొనియాడారు. ఉపవాస దీక్షలతో, అల్లాహ్ ప్రార్థనలతో గడిపే ఈ పవిత్ర సమయంలో ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే సంకల్పంతోనే బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఈ తోఫా కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ రమ్య, టౌన్ ప్రెసిడెంట్ బిక్షపతి, కౌన్సిలర్ బూడిద మధు, మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, స్థానిక ముస్లిం మత పెద్దలు, షేక్ కరీం పాల్గొన్నారు.

షెటర్స్‌లోనే వ్యాపారాలు చేసుకోవాలి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి మున్సిపాలిటీలో స్ట్రీట్ వెండర్స్ తమ దుకాణాల ద్వారా వ్యాపారాలు చేసుకునేవారు రోడ్డుపై తోపుడు బండ్లను పెట్టుకోవద్దని మున్సిపాలిటీ చైర్ పర్సన్ తడక వెంకటేశ్వర్లు వ్యాపారస్తులకు సూచనలు చేస్తూనే మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయన మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి మున్సిపల్ పాలక వర్గంతో కలిసి సోమవారం పోచంపల్లి పట్టణంలోని ప్రధాన రోడ్డుపై ఇరుపక్కల వ్యాపారాలు చేస్తున్న యజమానులతో నేరుగా కలిసి వాహనాల రాకపోకలకు, పార్కింగ్, ట్రాఫిక్, ఆర్టీసీ బస్ డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులు ఫిర్యాదుల దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేసి తోపుడుబండ్లపై పండ్లు పూలు కూరగాయలు టిఫిన్ సెంటర్లు ఇంకా ఇతర వ్యాపారాలు చేసుకునేవారు. ఎట్టి పరిస్థితిలో రోడ్లపై పెట్టవద్దని తమతమ దుకాణాల్లోనే వ్యాపారాలు కొనసాగించుకోవాలని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, గౌడ్ కౌన్సిలర్లు కొండమడుగు ఎల్ల స్వామి, సూరేపల్లి రాధికా రమేష్, రావుల జంగయ్య యాదవ్, దేవరాయ కుమార్, మున్సిపల్ అధికార సిబ్బంది నేతాజీ యువజన సమాఖ్య అధ్యక్షులు గుణిగంటి రమేష్ గౌడ్ ఉన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాపక్షం/గరిడేపల్లి: ప్రతి ఒక్కరు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి, వాటిపై అవగాహన కలిగి ఉండాలని గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో షీటీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల, రోడ్లు ప్రమాదాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైన ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీటీమ్స్‌ఫోన్ నెంబర్ 87126 86056 కి సమాచారం ఇవ్వాలని, తల్లిదండ్రులను, గురువులను గౌరవించి ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం పోలీస్ కళాజాత వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రసన్నకుమారి, వైస్ ప్రిన్సిపాల్ సతీష్, హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ, కానిస్టేబుల్ రవీందర్, ప్రశాంత్, మురళిచారి, శేఖర్, గోపయ్య, చారి, కృష్ణ, గురులింగం, నాగార్జున పాల్గొన్నారు.

చోక్లతండ గ్రామ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

త్వరలో చోక్లతాండలో పర్యటిస్తానని కలెక్టర్ హామీ

ప్రజాపక్షం/తుర్కపల్లి : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని చోక్లతండ గ్రామ భూనిర్వాసితులతో సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ భూక్య రాజారాం నాయక్ సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య రాజారాం మాట్లాడుతూ బస్వాపూర్ రిజర్వాయర్‌లో కోల్పోతున్న గ్రామ ఇండ్ల, భూముల నష్టపరిహారాన్ని త్వరగా ఇప్పించాలని, మా పునరావాసా నూతన గ్రామంలో మౌళికవసతులు ఏర్పాటు చేసి త్వరగా అభివృద్ధి చేయాలని, పట్టా భూముల నష్టపరిహారాన్ని త్వరగా చెల్లించాలని కోరారు. ఇప్పటివరకు 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు, బ్రతుకుదేరువు కోసం వలస వెళ్లిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించాలనీ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిచి తొందర్లోనే మీ గ్రామంలో పర్యటిస్తానని, సాధ్యమైనంత తొందరగా మీ సమస్యలు పరిష్కరిస్తాననన్నారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీను, లాలోజి, భూక్య వెంకటేష్, మధు, రాంకోటి, మోతిరాం, బాలు, రాజు, బిచ్చు, గ్రామస్థులు, భూనిర్వసితులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని సర్పంచ్ కృష్ణయ్య అన్నారు. కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్2 ఆధ్వర్యంలో మూడో రోజు సోమవారం మండలంలోని గూడూరు, కిష్టాపురం గ్రామాల్లో మురుగు కాల్వల పరిశుభ్రత చర్యలు చేపట్టారు. . కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యం, కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి, నాగరాజు, డాక్టర్ రవీందర్, ప్రవీణ్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

సామూహిక నిరాహార దీక్షలు జయప్రదం చేయండి

ప్రజాపక్షం/రామన్నపేట : వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలని, ఎంపిక అయిన లబ్ధిదారులకు పరికరాలు వెంటనే పంపిణి చేయాలని, బడ్జెట్లో నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేస్తూ మార్చి 13 హైదరాబాద్‌లో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మనం ఉపేందర్ తెలిపారు. సోమవారం రోజున రామన్నపేట మండలం కక్కిరేణి, జనంపల్లి గ్రామాలలో గ్రామ కమిటీ సమావేశాలలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 27 నెలలు అవుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డ, మండల ఉపాధ్యక్షులు పున్న శ్రీధర్, కక్కిరేణి గ్రామ అధ్యక్షురాలు మంగమ్మ, గ్రామ కార్యదర్శి చిల్ల రమాదేవి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం నిరసన చేపట్టారు. తమను క్రమబద్ధీకరించాలని ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మొదటిరోజు పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఈనెల 16న జిల్లా కేంద్రంలో 20న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఐఎస్ నవిత, డేటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనివాస్, సిఆర్‌పి భాస్కర్, వీరస్వామి, చందర్, శారద, మెసెంజర్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం గ్రామలో కోలువుదీరిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని టిపిసిసి రాష్ట్ర నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం శ్రీ ఆభయాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్, ధర్మకర్తల ప్రమాణ స్వీకారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ప్రమాణ స్వీకారం అనంతరం పాలక మండలి సమావేశానికి ముఖ్య అతిథిగా హుజూర్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కవిత అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, గూడెపు శ్రీనివాస్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటి చైర్మన్‌గా వేలిశెట్టి ఆంజనేయులు, ధర్మకర్తలుగా నిడిగొండ ఆశోక్, చీకూరి శ్రీనివాస్, బండ్ల వెంకట్రాములు, మాసంపల్లి నాగరాజు, రెడపంగు రజిత లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ గురవయ్య, చీకూరి అంజయ్య, శాసనాల నాగ సైదయ్య, చీకూరి సోమయ్య, నందిగామ వీరబాబు, కాల్వ పెద వెంకటేశ్వరరావు, నిడిగొండ భూషయ్య, కాసాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సత్య వాక్కుతో వ్యాపారవేత్తగా ఎదిగిన వ్యక్తి కీ.శే తడక ముత్యాలు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : సత్య వాక్కుతో వ్యాపార వేత్తగా ఎదిగిన వ్యక్తనీ ఎందరికో ఆదర్శంగా నిలిచి నిరాడంబర గడిపిన అక్షయపాత్ర లాంటి గొప్ప మనిషి కీ.శే తడక ముత్యాలు అని పలువురు రాజకీయ ప్రముఖులు వ్యాపారులు కొనియాడారు. సోమవారం ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు ఆయన సంతాప సభలో చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సిసిరోడ్డు పనులు ప్రారంభం

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మల్కాపూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని గ్రామ సర్పంచ్ సొన్నాయిల రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుల బాలయ్య, వార్డు మెంబర్లు సొల్లేటి రాజు, తోడేటి సత్యనారాయణ, తిరుమల నరేష్, తుడుము లావణ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపిపికి పితృ వియోగం

ప్రజాపక్షం/చౌటుప్పల్ : చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో మాజీ ఎంపీపీ తాడూరు వెంకట్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి కన్ను మూయడంతో ఆయన పార్థివ దేహం పై మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పబ్బురాజు, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్, సిపిఐ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: మహిళలు అన్ని రంగాలలో ప్రతిభను చాటాలని హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రాధిక అరుణ్‌కుమార్ దేశ్ ముఖ్ అన్నారు. మహిళ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం మూడవ వార్డులో ఎస్వీ చారిట్రబుల్ టస్టు ఆధ్వర్యంలో భారీ ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్‌రెడ్డి, ట్రస్టు చైర్మన్ కోతి సాయిచరణ్, కౌన్సిలర్లు మోదాల కామేశ్వరిసైదులు, కోతి జ్యోతి ఉపేందర్, దొంతిరెడ్డి పద్మ పాల్గొన్నారు.

కరాటే చాంపియన్‌షిఫ్‌లో బహుమతులు సాధించిన కిట్స్ కళాశాల విద్యార్థినులు

ప్రజాపక్షం/కోదాడ: కరాటే చాంపియన్‌షిఫ్ పోటీలో కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్లపల్లి గాంధీ తెలిపారు. సోమవారం కోదాడ పట్టణంలోని మహిళ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరిపేటలో ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ ఛాంపియన్‌షిఫ్ పోటీలో కరాటేలో కట విభాగంలో కిట్స్ కళాశాల బిటెక్ మొదటి సంవత్సరం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతున్న మల్లూరి అంజలి మొదటి బహుమతిగా కరాటే ట్రోఫిలో ప్రశాంస పత్రం అందుకున్నారు. ఇదే కరాటేలో కట విభాగంలో బిటెక్ కంప్యూంటర్ సైన్స్ విభాగంలో సైన్స్ ఇంజనీరింగ్ చదువుతున్న జోగి రవళి ద్వతీయ

బహుమతి, కరాటేలోని కుమితే ఫైటింగ్‌లో తృతీయ బహుమతి అందుకున్నట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు, కరాటే మాస్టర్ మాధవిలత పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో బిసిలకు రూ.50వేల కోట్లు కేటాయించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఈనెల 20న రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో బీసీలకు రూ.50వేల కోట్లు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. సోమవారం ఆయన స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఇప్పటివరకు మూడు బడ్జెట్‌లు పూర్తయినా కనీసం రూ.20వేల కోట్లు కూడా కేటాయించలేదని, ఈ బడ్జెట్‌లో రూ.50వేల కోట్లు కేటాయించి బీసీలను ఆదుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను ఈ బడ్జెట్‌లో కేటాయించి విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకుల దాసరాజు జయరాజు, సత్యప్రకాశ్ నాయుడు, కొమర్రాజు వెంకట్, భరత్, గడ్డం సైదులు, రెడ్డపాక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లపై '22ఏ' ఉరితాడును తొలగించాలి

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : రిజిస్ట్రేషన్ చట్టం 1977లోని సెక్షన్ 22ఏ కారణంగా పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే నిషేధిత జాబితా నుంచి పేదల ఇళ్లను తొలగించాలని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్టలోని బీసీ కాలనీ, ఇందిరా కాలనీ, ఎస్సీ కాలనీ, బేడ బుడగ జంగాల కాలనీల్లోని ప్రజలు తమ సొంత ఇళ్లపై హక్కులు కోల్పోయి క్రయవిక్రయాలు చేయలేక ఇబ్బంది పడుతున్నారు' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉన్నా, ముందస్తు నోటీసులు లేకుండా సెలవు దినాల్లో ఇళ్లను కూల్చివేశారు. అటువంటిది ఇక్కడి

ఎమ్మెల్యే ఇచ్చే భరోసాను ప్రజలు ఎలా నమ్మాలి? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాయమాటలు ఆపి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి ఈ 760 ఇళ్లను రిజిస్ట్రేషన్ చేయించేలా చర్యలు తీసుకోవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి సత్యనారాయణ, బాధితులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి : పద్మ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. సోమవారం పట్టణంలోని 13 వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తిరుమలగిరి వజ్రంతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగపిల్లలకు 21 సంవత్సరాలు రాకముందే వారికి వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని అట్టి తల్లిదండ్రులపై కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం చిన్నారులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీ, టీచర్ రజిత, వార్డు ఆఫీసర్ వినయ్, కానిస్టేబుల్ సైదులు, అంగన్‌వాడి టీచర్లు లలిత, లక్ష్మీ దేవి, నాగమణి, చాంద్,సుల్తానా పాల్గొన్నారు.

పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి

ప్రజాపక్షం/నకిరేకల్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక ద్వారా పట్టణాలు,గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన 2 కే రన్ ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే పట్టణాలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,ప్రజా పాలన స్పెషల్ ఆఫీసర్ డి వై ఎస్ ఓ అక్బర్ అలీ మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్,మండల స్పెషల్ ఆఫీసర్ కిరణ్ కుమార్,ఎంపీడీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత పట్టణంగా నకిరేకల్

ప్రజాపక్షం/నకిరేకల్: పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో దాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా నకిరేకల్ ను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్ తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్లాస్టిక్ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. సోమవారం నిర్వహించిన 2కే పరుగులో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ఇప్పటికే పట్టణంలోనివ్యాపారవేత్తలు, దుకాణదారులు, వినియోగదారులకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు.

లక్ష్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరాలనే లక్ష్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికనీ మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు నిండు ఆరోగ్యంగా ఉంటారని ఆయుః ప్రమాణాలు పెరుగుతాయని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి పరిణాళికలో భాగంగా సోమవారం ఆయన మున్సిపాలిటీ పాలక వర్గం, సిబ్బంది గ్రామ యువకులు వివిధ సంఘాల నాయకులతో కలిసి వినోబా మందిరం నుండి పోలీస్ స్టేషన్ వరకు 5కే రన్ నిర్వహించారు. అనంతరం ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా నూతనంగా ఎన్నికైన మహిళా కౌన్సిలర్లను, మునిసిపల్ కార్యాలయా మహిళా ఉద్యోగులను, ఆర్పిలను పారిశుద్య మహిళా సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమములో కమిషనర్ అంజన్ రెడ్డి వైస్ చైర్ పర్సన్ కొయ్యడ రజని, కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య పాల్గొన్నారు.

ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

ప్రజాపక్షం/మునుగోడు: మునుగోడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్‌ను సోమవారం పంపిణీ చేశారు. కొంపల్లి కేజీబీవీ, గురుకుల బాలికల పాఠశాలలతో పాటు కొంపల్లి, పలివెల,కిష్టపురం గ్రామాల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు మొత్తం 450 ఎగ్జామ్ ప్యాడ్స్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు అధ్యక్షులు నారబోయిన రవి,మండల విద్యాధికారి టి.మల్లేశంతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి సర్పంచ్ జిడిమాడ్ల నిర్మల నర్సింహ,పలివెల సర్పంచ్ గజ్జెల బాలరాజు, లయన్స్ క్లబ్ సభ్యులు మిర్యాల వెంకటేశ్వర్లు, అనంత స్వామి గౌడ్,మిర్యాల వెంకటేశం,మిర్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరెంట్ షాక్ తగిలి ఆవు మృతి

ప్రజాపక్షం/చందంపేట; నల్గొండ జిల్లా చందంపేట మండలం పోల్యానాయక్ తండా గ్రామ పంచాయతీకి చెందిన రైతు రామావత్ రాంచందు నాయక్ తన పొలంలో ఆదివారం తన ఆవును కట్టేసి ఇంటికి వచ్చారు. సోమవారం తెల్లవారుజామున తిరిగి రైతు రాంచందు పొలం వద్దకు వెళ్లగా కరెంట్ షాక్ తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ. 70వేల విలువగల ఆవు మరణించడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. విద్యుత్ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని రైతు వేడుకున్నాడు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు విద్యుత్ వైర్లు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకొని, రైతులకు కూడా అవగాహన కల్పించాలని గ్రామ పెద్దలు కోరారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని నిరసన

ప్రజాపక్షం/గుండాల; సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు భోజన విరామ సమయంలో మండల వనరుల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రతినిధి దేవనబోయిన లింగయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరికి నిరసనగా టిఎస్ యూటిఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మొదటి రోజు పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 16న జిల్లా కేంద్రంలో, ఈనెల 20న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఎంఐఎస్ నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ హనీఫ్, మెసెంజర్ ముత్తయ్య, పిటిఐ నరసయ్య పాల్గొన్నారు.

వీడ్కోలు కార్యక్రమం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రుల మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో గ్రామ ప సర్పంచ్ ఆవుల సాయిప్రసాద్, ఉపాధ్యాయ బృందం, సిఆర్పి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణ చర్యలు ఎక్కడ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నింగిని దాటుతున్న నిత్యావసర ధరలు నియంత్రణ చర్యలు అధికారులు కాగితాలకే పరిమితం చేశారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మండల సమితి సమావేశం పద్మ అధ్యక్షతన సోమవారం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదలు రెండు పూటలా తిండి తినే పరిస్థితి లేదని వాపోయారు. పెరిగిన ధరలను నియంత్రించకుండా గ్యాస్ ధరలను పెంచడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూర చేయాలని డిమాండ్ చేశారు. పంది ర్లపల్లి చెరువును మినీ ట్యాంక్ బండ్ చేస్తామని గత ప్రభుత్వం నిధులు మమంజూరు చేసిందని, ఈ విషయమై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. చెరువు హద్దురాలు చెరిపి కబ్జా చేస్తున్నారని, అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియా బుకింగ్ ఆన్ లైన్ విధానాన్ని రద్దు చేసి రైతులకు సరిపడా యూరియా అందించాలన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, మహిళా సమాఖ్య నాయకురాలు ఎర్రబోతు పద్మ, బంటు రాజేశ్వరి, యాదగిరి, మట్టయ్య, జగన్, సైదమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ఘాతంతో టిప్పర్ దగ్ధం...డ్రైవర్ మృతి

ప్రజాపక్షం/చండూరు : విద్యుత్ ఘాతంతో టిప్పర్ దగ్ధం అయ్యిన సంఘటన నల్లగొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. తుమ్మలల్లి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బంగారిగడ్డ గ్రామం నుండి నాంపల్లి మండల కేంద్రం వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు పనుల విస్తరణల లో భాగంగా టిప్పర్లు రోజు మాదిరిగా మట్టిని తరలిస్తున్నాయి. అందులో భాగంగా సోమవారం తుమ్మలపల్లి గ్రామ శివారులో జరుగుతున్న రోడ్డు పనులలో టిప్పర్ ద్వార వచ్చిన మట్టిని అన్ లోడ్ చేసి టిప్పర్ ట్రాలిని క్రిందికి దింపకుండానే పైన ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లు ను గమనించకుండా టిప్పర్‌ను ముందుకు తీసుకురావడంతో కరంటు షాక్ తగిలి మంటలు అంటుకొని టిప్పర్ పూర్తిగా కాలిపోయింది. కరంటు షాక్‌తో అప్పటికే గాయపడిన టిప్పర్ డ్రైవర్ బయటకు దూకి తమ ప్రాణాలను కాపాడుకున్నప్పటికి అప్పటికే కాళ్లు, చేతులు కడుపు భాగంలో తీవ్రంగా గాయలు కావడంతో అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్‌లో నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు మృతి చెందారు.అక్కడ ఉన్న గ్రామస్తులు ఫైర్ ఇంజన్ అదికారులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు.

చండూరులో ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలి: సిపిఐ మండల కార్యదర్శి సతీష్ కుమార్

చండూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంలో ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్వరాజు సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ కు 40 కిలో మీటర్ల దూరం ఉన్న చండూరులో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ ఇంజన్ వచ్చే సమయానికి పూర్తి నష్టం జరుగుతుందన్నారు.ప్రభుత్వం వెంటనే చండూరుకు ఫైర్ స్టేసన్‌ను మంజూరు చేయాలని డిమండ్ చేశారు.

ఎన్‌జి కళాశాలలో హరిత ఇంధనంపై జాతీయ సదస్సు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ఈ నెల 12,13 తేదీలలో నల్లగొండ పట్టణంలోని ఎన్‌జి కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హరిత ఇంధన వనరుల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్,సదస్సు సంచాలకులు డాక్టర్ అంతటి శ్రీనివాస్ తెలిపారు.సోమవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫసర్ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ప్రొఫసర్ వి. అంజిరెడ్డి సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో హరిత ఇంధన వనరులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ సెక్రెటరీడాక్టర్ పరంగి రవి కుమార్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. మునిస్వామి, విద్యాత్మిక సమన్వయ కర్త బత్తిని నాగరాజు, రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ అనిల్ అబ్రహం, డాక్టర్ అనిల్ బొజ్జ,డాక్టర్ బి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 6వ వార్డు కౌన్సిలర్ చిలుమల సునీల్ రెడ్డి, యుపిహెచ్‌సి గిరినగరం హాస్పటల్ వైద్యాధికారి డాక్టర్ బి ప్రణీత్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యుపిహెచ్‌సి గిరినగర్ ఆరోగ్య కేంద్రంలో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిభిరంలో సూర్యాపేట జనరల్ హాస్పటల్‌కు చెందిన వివిధ రకాల వైద్యులు ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి పరీక్షలు, గైనకాలజీకి సంబంధించిన వైద్యులు చిన్నపిల్లల వైద్యులు విచ్చేశారని, ఆసుపత్రి పరిధిలోని రోగులు హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఈ శిభిరంలో పేషంట్లను పరీక్షించి అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలతో పాటు పేషంట్లకు బిపి, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటేష్, సమీరా, శ్రీకాంత్‌వర్మ, సూపర్‌వైజర్స్ రమణ, ఏకస్వామి, నర్సింగ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి , ఫార్మసి బి మధు, ఎల్‌టి భార్గవి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

యువత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : యువత సాంకేతిక పరిజ్ఞానం,వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని బాలుర ఐటిఐ,ఐటిసిలో నూతనంగా ఏర్పాటు చేసిన 6 స్వల్పకాలిక కోర్సులను మేయర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం,వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం కోసం రూ.17 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,ఏసిఎల్‌పి అరుణ, బాలుర ఐటిఐ ఇన్చార్జి ప్రిన్సిపాల్ తులసిరామ్,నరేందర్ రవీందర్ రెడ్డి,చక్రవర్తి,సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెంటనే పిఆర్‌సి ప్రకటించాలి

ప్రజాపక్షం/నకిరేకల్: రాష్ట్రంలోని ఉద్యోగులు,ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్‌టీయూటీఎస్ కట్టంగూర్ మండల శాఖ ఆధ్వర్యంలో,రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఓరుగంటి శ్రీనివాసులు సహకారంతో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు,పెన్సిళ్లు, పెన్నులు, హాల్ టికెట్ కవర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల జానారెడ్డి,ఎంపిడిఓ జ్ఞానప్రకాశ్ రావు, ఎంఈవో అంబటి అంజయ్య, ప్రధాన ఉపాధ్యాయురాలు కందాల రమ,మండల అధ్యక్షుడు నిమ్మనుకోటి వెంకటరమణ, ప్రధానకార్యదర్శిచింతకాయల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రెన్యూవల్ చేసి జీతాలు ఇవ్వాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నల్లగొండ జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను రెన్యూవల్ చేసి పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. సోమవారం ఆయన బీసీ సంక్షేమశాఖ కమీషనర్ బాల మాయదేవిని కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. 11 నెలల నుంచి వసతిగృహ ఉద్యోగస్తులకు జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మానవతా దృక్పదంతో వారికి పెండింగ్‌లో ఉన్న జీతాలు అందించడంతోపాటు రెన్యూవల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో బొల్లెపల్లి స్వామిగౌడ్, గోదా రవీందర్ తదితరులు ఉన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలంలోని మాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాదాపూర్ నందు ఆశయం ఇన్నోవేషన్ మిషన్ స్వచ్ఛంద సంస్థ (ఏఐఎం) ఫౌండర్ చీర్ల మహేందర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి కె.సత్య నారాయణ ముఖ్య అతిథిగా హాజరై హాల్ టికెట్లు, పెన్నులు ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ జానీ ఆఫ్ఘన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీక

ప్రజాపక్షం/డిండి; ప్రజాపాలనలో ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని ప్రభుత్వ నిర్ణయం పట్ల ప్రజలందరూ ప్రభుత్వానికి మద్దతు పలుకుతున్నారని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం డిండి మండలంలోని ఎర్రారం గ్రామంలో ఆక్రమ్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎంఎల్ఏ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/నకిరేకల్: కేతేపల్లి మండలం ఉప్పలపహాడ్ గ్రామంలో నిర్వహించనున్న శ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి 9వ వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవత బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బోళ్ల వెంకట్ రెడ్డి, కంపసాటి శ్రీనివాసు తదితరు పాల్గొన్నారు

మండల వైద్యాధికారిగా చింతపల్లి వనిత

ప్రజాపక్షం/త్రిపురారం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిగా డాక్టర్ చింతపల్లి వనిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు.మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి ఇందిరమ్మ కాలనీలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన డాక్టర్ సంజయ్ వేములపల్లి మండలంప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా బదిలీపై వెళ్లారు.

స్కూల్‌కు స్టడీచైర్స్, స్పోర్ట్స్ డ్రెస్సులు బహుకరణ

ప్రజాపక్షం/నూతనకల్ : మండలంలోని వెంకేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చాయ్ మిల్లెట్స్ సంస్థ సిఈఓ చిత్తలూరి సతీష్ కుమార్ సోమవారం విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని స్టడీచైర్స్, స్పోర్ట్స్ డ్రెస్సులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవడం, క్రీడల్లో పాల్గొనడం కోసం ఈ సహాయం అందిస్తున్నట్లు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, పిఈటి కల్పన, చాయ్ మిల్లెట్స్ బృందం తుంగతుర్తి నియోజక వర్గ సేవాదల్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయం తక్షణమే అందించాలనిఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ తెలంగాణ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మేడి పాపయ్య మాదిగ మాట్లాడుతూ అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల సాగు భూమి కేటాయించాలని కోరారు.జిఓ నెం.58,59 ప్రకారం అసైన్డ్ భూములను పట్టా చేసి వాటిని అమ్ముకునే, కొనుగోలు చేసే హక్కులు కల్పించాలని తెలిపారు.అలాగే విద్యా హక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం ఉచిత విద్యను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్‌సి కార్పొరేషన్ శాఖకు రూ.15వేల కోట్ల నిధులు కేటాయించి సబ్సిడీ

రుణాలు మంజూరు చేయాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనంగా రూ.20 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.తోళ్ల పరిశ్రమల శాఖకు రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించి లీడ్ క్యాప్ భూములను పరిరక్షించేందుకు చైర్మన్‌ను నియమించాలని, తోళ్ల పరిశ్రమలు ఏర్పాటు చేసి మాదిగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకులు రామాంజి సైదులు మాదిగ, మేడి నర్సింహ మాదిగ, నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జి పుల్లెంల ఏడుకొండలు,జిల్లా అధ్యక్షుడు కుడతాల నాగయ్య మాదిగ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో హెచ్‌పీవీ టీకా కేంద్రం తనిఖీ

ప్రజాపక్షం/నందికొండ: నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కేంద్రాన్ని నల్గొండ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పద్మ సోమవారం సందర్శించి తనిఖీ చేశారు. అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈవ్యాక్సినేషన్ కార్యక్రమ పురోగతిని ఆమె పరిశీలించి వైద్య సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రి పరిధిలోని అర్హులైన ప్రతి బాలిక హెచ్‌పీవీ టీకా పొందేలా వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి వారంలో సోమవారం, మంగళవారం, గురువారం, శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్‌లో టీకాలు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాక్సిన్ కోల్డ్ మేనేజర్ ఉదయ్,యూఎఫడబ్ల్యూసీ వైద్యులు డాక్టర్ హరీష్,డాక్టర్ స్టెఫీ,సూపర్వైజర్ కమలమ్మ,హెల్త్ అసిస్టెంట్లు గంగాభాయి, తిరుమలాచారి తదితరులు పాల్గొన్నారు.

100 పడకల ఆసుపత్రిగా మార్చాలి

ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలగా మార్చి రాబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో రూ.40 కోట్లు కేటాయించి నూతన భవనం నిర్మించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రహదారి బంగ్లాలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పేద రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 సంవత్సరాల క్రితం ఏర్పడిన రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి పాత నియోజకవర్గ కేంద్రంగా సుమారుగా 8 మండలాలకు సేవలు అందించారు.

రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో రూ.40 కోట్లు కేటాయించి నూతన భవనం నిర్మించాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు రెబ్బాస్ రాములు, టీడీపీ మండల నాయకులు ఫజల్ బేగ్, సిపిఐ మండల నాయకులు రచ్చ యాదగిరి పాల్గొన్నారు.

వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/హాలియా: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి వడ్డెర సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. సోమవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వడ్డెర సంఘం నాయకులు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఏళ్ల తరబడి ఎటువంటి కార్పొరేషన్ లు లేక రుణాలు అందక వడ్డెర కులస్తులు ఇప్పటికీ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ఆ సంఘం అధ్యక్షుడు తన్నీరు పుల్లయ్య తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో వడ్డెర కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు.అందువలన తమకు అన్ని విధాలుగా ఉపయోగపడే కార్పొరేషన్ను తక్షణం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. వీరి వెంట ఆ సంఘం గౌరవ అధ్యక్షులు గుంజ అంకారావు,ఉపాధ్యక్షులు వెంకట్ రాములు,లింగయ్య,కార్యదర్శి మహేష్,వెంకన్న, రాజశేఖర్,ఓర్సు అంజయ్య, అండమ్మ,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల అన్ లిమిటెడ్ షాపింగ్ మాల్ ఎదుట సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా టూ టౌన్ ఎస్ఐ వైసైదులు తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం తెల్లవారుజామున నిర్లక్ష్యంగా అతివేగంతో దూసుకొచ్చిన కారు రోడ్లను శుభ్రం చేస్తున్న మున్సిపల్ మహిళా కార్మికురాలు,అలాగే స్కూటీపై వెళ్తున్న మసుదుల్లా ఖాన్‌లపై దూసుకెళ్లిందని తెలిపారు.ఈప్రమాదంలో మున్సిపల్ మహిళా కార్మికురాలు అన్నపూర్ణ రెండు కాళ్లు విరిగిపోవడంతో పట్టణంలోని ఆరోగ్య హాస్పటల్లో చికిత్స పొందుతుందని.అదే సమయంలో స్కూటీపై వెళ్తున్న మసుదుల్లా ఖాన్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులోని మల్లారెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు. ఈప్రమాదం కారు డ్రైవర్ నిర్లక్ష్యం,అతివేగమే కారణమని కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కౌన్సిలర్‌గా కుందూరు ప్రమాణ స్వీకారం

ప్రజాపక్షం/హాలియా: హాలియా మున్సిపాలిటీలోని మూడో వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కుందూరు వెంకటరెడ్డి చేత మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు.మున్సిపాలిటీలో గెలిచిన కౌన్సిలర్ల అందరి చేత గత నెల ప్రమాణస్వీకారం చేయించిన సంగతి విదితమే. అనివార్య కారణాల వలన గత నెల ప్రమాణ స్వీకారం చేయలేకపోయిన మూడో వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి చేత సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,శ్రీహరి,వెంపటి శ్రీనివాస్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాపక్షం/ హాలియా: హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి నూతనంగా ఏర్పడిన పాలకవర్గం సమన్వయంతో కలిసి పని చేయాలని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించేలా కౌన్సిలర్లు చూసుకోవాలని చెప్పారు. అభివృద్ధికి వస్తున్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,చైర్మన్ చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం సాంప్రదాయం

ప్రజాపక్షం/బీబీనగర్ : మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి సాంప్రదాయమని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ మహిళా కార్మికులను ఆయన శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, వార్డు సభ్యులు మంగ అశోక్, రొడ్డ యమునా, నెల్లుట్ల శ్రీశైలం, ఆకుల రాజ్యలక్ష్మి , కాసుల వరలక్ష్మి ఉన్నారు.

మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/చండూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చండురు మాజీ జెడ్‌పిటిసి మాధగోని విజయలక్ష్మిని, చండూరు మున్సిపల్ 4వ వార్డ్ కౌన్సిలర్ జెల్లా ధనమ్మని సన్మానించిన పదవ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్.ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, చండూరు మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య,బంగారిగడ్డ మాజీ సర్పంచ్ బోయపల్లి బిక్షమయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు దోటి వెంకన్న,జెల్ల శ్రీను,ప్రజాపక్షం రిపోర్టర్ చండూరు కర్నాటి వెంకటేశం,సిపిఐ నాయకులు పల్లె శంకరయ్య,అందిరా పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/బీబీనగర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం టైగర్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పంజాల సదానందం గౌడ్, సామ మల్లారెడ్డి పాల్గొన్నారు.



ప్రజాపక్షం/అర్వపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని మండల కేంద్రంలోని అర్వపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీసు, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయితీ సిబ్బందిలకు ఘనంగా పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరబోయిన మహారాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

ప్రజాపక్షం/వేములపల్లి: ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు.మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన 161 మంది విద్యార్థులుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావులపెంటకు చెందిన 77 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.సోమవారం ఎస్‌హెచ్‌వో వద్ద నుంచి రెండవ సెట్ పరీక్షా ప్రశ్నపత్రాలను స్వీకరించి భద్రతా చర్యల మధ్య పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచినట్లు ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు.

హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం

ప్రజాపక్షం/మర్రిగూడ: గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు.14 సంవత్సరాలు పూర్తై 15 సంవత్సరాలు నిండని బాలికలకు ఈటీకాను అందజేస్తున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే హ్యూమన్ పాపిలోమా వైరస్ నుంచి బాలికలను రక్షించడమే ఈటీకా కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ కుమార్తెలకు బాధ్యతగా టీకా వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో హెచ్‌పీవీ

వైరస్ వల్ల వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని తెలిపారు.ఇలాంటి ప్రజారోగ్య కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్య అవగాహన పెంచడంతో పాటు భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవితం అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ ఆర్ఎంఓ

అర్హులైన బాలికలు హెచ్‌పివి టీకా తీసుకోవాలి

ప్రజాపక్షం/నందికొండ:మహిళల్లో ప్రాణాంతకంగా మారుతున్న సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించేందుకు హెచ్‌పీవీ టీకా ఎంతో కీలకమని నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వర్ణ మానస పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అర్హులైన బాలికలందరూ వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.సోమవారం నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని నందికొండ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరికృష్ణతో కలిసి ఆమె ప్రారంభించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, స్థానిక అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ నిర్వహించిన ఈ

కార్యక్రమంలో టీకా తీసుకున్న బాలికలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాయర్ల బాబు రావు,పిల్లల వైద్యుడు డాక్టర్ రవి,నర్సింగ్ సూపరింటెండెంట్ పాలినా,హెడ్ నర్సులు కిరణ్ కుమారి పాల్గొన్నారు.

జిల్లాలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభం

నేటి నుంచి ఏప్రిల్ 9 వరకు ప్రత్యేక కార్యక్రమం: డాక్టర్ జి.వి. రమేష్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జిల్లాలోని పశువులను గాలి కుంటు వ్యాధి (ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ FMD) నుంచి రక్షించేందుకు ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక అధికారి డాక్టర్ జివిరమేష్ తెలిపారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో సుమారు 3 లక్షల పశువులకు మార్చి 10వ తేదీ నుంచి ఏప్రిల్ 9వ తేదీ వరకు నెల రోజుల పాటు ఈ టీకాలు వేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం కోసం పశు వైద్య సిబ్బంది, గోపాల మిత్రులతో కలిపి మొత్తం 80 బృందాలను ఏర్పాటు చేసి గ్రామాల వారీగా టీకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. టీకాలు వేసిన వివరాలను ccభారత్ పశుధన్" యాప్‌లో నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

వ్యాధి కారణం..లక్షణాలు

గాలి కుంటు వ్యాధి ఒక వైరస్ వల్ల వచ్చే అత్యంత అంటువ్యాధి. ఇది ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులలో కనిపిస్తుంది. బాధిత జంతువుల లాలాజలం, ముక్కు స్రావాలు, పాదాల గాయాల నుంచి వచ్చే ద్రవం, కాలుష్యమైన మేత, పరికరాల ద్వారా కూడా ఈ వ్యాధి పశువులకు అధిక జ్వరం (104106 ఎఫ్‌వరకు),నోటిలో బుడగలు లేదా పుండ్లు,నాలుకపై గాయాలు, పెదవులు,దంతాల దగ్గర బ్లిస్టర్లు, పాదాల మధ్య గాయాలు, నడవలేక కుంటడం,ఎక్కువ లాలాజలం కారడం,పాల ఉత్పత్తి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.కొన్ని సందర్భాల్లో దూడలు అకస్మాత్తుగా మరణించే ప్రమాదం కూడా ఉంటుంది.

వ్యాధి చికిత్స..వ్యాధి నివారణ

ఈ వ్యాధికి ప్రత్యేక వైరస్ మందు లేకపోయినా లక్షణాల ఆధారంగా చికిత్స అందిస్తారు. గాయాలను పొటాషియం పెర్మాంగనేట్ నీటితో కడగడం, యాంటీబయాటిక్స్, నొప్పి నివారణ మందులు, విటమిన్ బి కాంప్లెక్స్ ఇవ్వడం, పశువులకు మృదువైన మేత ఇవ్వడం వంటి చర్యలు చేపడతారు.గాలి కుంటు వ్యాధి నివారణకు ఎఫ్ఎమ్‌డీ టీకా ప్రతి ఆరు నెలలకు ఒకసారి వేయించడం అవసరమని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. అలాగే ప్రజాప్రతినిధులు కూడా గ్రామాల్లో పూర్తి స్థాయిలో టీకా కార్యక్రమం విజయవంతం అయ్యేలా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారుచేశారు.

స్త్రీలే సృష్టికి మూలం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: స్త్రీలను గౌరవించడం ప్రతి మనిషికి కనీస బాధ్యతగా ఉండాలి అని ఐబీసీ ఛానెల్ మేనేజింగ్ డైరెక్టర్ ఏచూరి శైలజ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆమె నగరంలోని న్యూస్ హైస్కూల్లో కొత్వాలు ఆంజనేయులు సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని న్యూస్ హైస్కూల్లో జరిగిన కవి సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రముఖ సాహితీ వేత్త ప్రొఫసర్ బెల్లి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏచూరి శైలజ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తల్లి,చెల్లిని గౌరవించే విధంగా ప్రతిస్త్రీ ను కూడా గౌరవంగా చూడాలని పిలుపునిచ్చారు. ఇటీవల కార్పొరేటర్‌గా విజయం సాధించిన ప్రముఖ కవి గంట్ల అనంత రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భాను శ్రీ కొత్వాల్ డాక్టర్ పగడాల నాగేందర్,పెరుమాళ్ళ ఆనంద్,బండారు శంకర్,చెరుపల్లి సంధ్య,నయమా,నాగులపాటి అశ్విని,గద్దపాటి రేణుక,డాక్టర్ సాగర్ల సత్తయ్య,కోమటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు ముందంజ

ప్రజాపక్షం/మర్రిగూడ: మండలంలోని శివన్నగూడ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రాపోలు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, మండల విద్యాధికారి శారదను తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య, సర్పంచ్ రాపోలు యాదగిరి శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల అధిక వసూళ్లపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/మునుగోడు: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తూ పేద ప్రజల నుంచి అధిక రుసుములు వసూలు చేస్తున్న మీసేవ,ఆధార్ నమోదు కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నాయకులు కోరారు.సోమవారం తహశీల్దార్ నరేష్‌కు డివైఎఫ్ఐ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయించిన రుసుములను పక్కనబెట్టి కొందరు నిర్వాహకులు అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.కొత్త ఆధార్ నమోదుకు రుసుము లేకపోయినా ఒక్కొక్కరి నుంచి రూ.200 వరకు తీసుకుంటున్నారని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న కేంద్రాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని, లేదంటే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి నరేష్,నాయకులు మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లాలోని మాజీ సర్పంచ్‌లు జిల్లా కలెక్టరేట్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులను విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు. మాజీ సర్పంచులు పంచాయితీరాజ్ అధికారుల చుట్టూ తిరగగా ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగగా రాష్ట్ర ప్రభుత్వం, పంచాయితీరాజ్ కమీషనర్, పంచాయితీరాజ్ మినిస్టర్ జిఓలు ఇచ్చినా నేటి వరకు అవి కార్యారూపం దాల్చలేదన్నారు. అందుకు నిరసనగా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన తెలుపుతున్నట్లు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, కేశబోయిన మల్లయ్య, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్ అందించాలి

ప్రజాపక్షం/చివ్వెంల : మండలంలోని అన్ని గ్రామాలకు 24 గంటల విద్యుత్ అందించాలని గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య మాట్లాడుతూ రైతులు పంట పొలాలు చివరి దశకు వచ్చినందున ఈ సమయంలో కరెంట్ అదనంగా రెండు గంటలైనా ఇవ్వాలని కోరారు. రైతులు ఆరుగాలం పండించిన పంట ఎండిపోతుందని అన్నారు. విద్యుత్ 24 గంటలు ఇవ్వాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు భాష్పంగు సునీల్, రైతులు అనంతుల ఎల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

మండల ఇన్‌చార్జి ఎంపిడిఒగా లాజర్

ప్రజాపక్షం/అర్వపల్లి : అర్వపల్లి మండల ఇంచార్జి ఎంపిడిఓగా తిరుమలగిరి ఎంపిడిఓ లాజర్‌కు అదనపు బాధ్యతను అప్పగించినట్లుగా ఎంపిఓ గోపి తెలిపారు. అర్వపల్లి మండల ఎంపిడిఓ పి ఝాన్సీ ఏప్రిల్ 22వ తేదీ వరకు హైదరాబాదు నుండి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ప్రభుత్వం నిర్వహించే శిక్షణ తరగతులకు హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండల ఎంపిడిఓకు అదనపు బాధ్యతను అప్పగించారని అన్నారు.

సవిరెడ్డి బాల్‌రెడ్డి మృతికి నివాళులు

ప్రజాపక్షం/తుర్కపల్లి : తుర్కపల్లి మండలంలోని రుస్తాపూర్ గ్రామంలో మరణించిన మాజీ సర్పంచ్ సవిరెడ్డి బాల్ రెడ్డి పార్థివదేహానికి మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారివెంట మండల నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు

ప్రజాపక్షం/మర్రిగూడ: మండలంలోని పశువులను గాలికుంటు వ్యాధి నుంచి రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పశువైద్య అధికారి డాక్టర్ పి. సురేందర్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 10వ తేదీ నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయనున్నట్లు ఆయన సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.మండలంలోని పశుపోషకులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఆయన సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : రోడ్డు ప్రమాదాలకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ ఆథారిటి ఆఫ్ ఇండియా, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్‌టిసి, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత సమావేశం (డిస్ట్రిక్ రోడ్డు సెఫ్టీ కమిటి డిఆర్ఎస్‌సి) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సంవత్సరం నుండి తరచుగా ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయో స్పాట్ బ్లాక్‌లను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, ప్రమాద నివారణకు సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పెట్రోలింగ్ వెహికిల్స్ అందుబాటులో ఉండాలన్నారు. పోలీసు పాఠశాలల బస్సులు రోడ్డు భద్రత ప్రమాణాలు కలిగి ఉన్నాయా లేవా రవాణా శాఖ అధికారులు చేపట్టాలన్నారు. వాహనాల ఓవర్‌లోడ్, బస్సుల తనిఖీల నివేదికను అందజేయాలని ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు లారీ డ్రైవర్లు, స్కూల్ బస్ డ్రైవర్లతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మున్సిపాలిటిలలో స్కూల్ జోన్స్ లాంటి ప్రాంతాలలో ఆటోరిక్షాలు, క్యాబ్ డ్రైవర్లు నెమ్మాదిగా వెళ్ళేలా మున్సిపల్ కమీషనర్లు అవగాహన కల్పించాలన్నారు. సౌండ్ ట్యాక్సీ మైన్ వాహనాలకు ఫిటినెస్ సర్టిఫికెట్లు ఉండేలా రేడియం స్టిక్కర్లు అంటించాలని, పరిశ్రమలకు చెందిన వాహనాల డ్రైవర్లకు సరిపడ నిద్ర ఉండేలా డ్యూటీలు వేసే విధంగా యాజమాన్యాలతో మాట్లాడితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. రాత్రిపూట పశువులు, కుక్కలు రోడ్లపై సంచరించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి తక్షణ చికిత్స అందించేందుకు రూ.1లక్షా 50 వేలు వారంలో సంబంధిత ఆసుపత్రికి అందజేస్తుందని, క్షతగాత్రులకు వెంటనే చికిత్స అందేలా చూడాలన్నారు. జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా ముందు వరసలో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అడిషనల్ ఎస్‌పి కె రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, డిఇఓ అశోక్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు, రవాణా, ఎక్సైజ్, ఆర్ అండ్ బి, ఎన్‌హెచ్65 అధికారులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్లపై విద్యుత్ లైట్లు ప్రారంభం

ప్రజాపక్షం/నల్లగొండ: పానగల్ ఫ్లైఓవర్,అద్దంకి బైపాస్ ఫ్లైఓవర్‌లపై ఇరుపక్కల నూతనంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండా రంగుల విద్యుత్ లైట్లు సోమవారం సాయంత్రం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య తెలిపారు స్మార్ట్ సిటీ అభివృద్ధి భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి దశలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి జరుగుతున్నది అని. ఈ లైట్లు పట్టణంలో రాత్రి సుందర దృశ్యాన్ని సృష్టిస్తాయని,ప్రజలకు మరింత సురక్షిత, సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించగలవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కార్పొరేటర్లు బొడ్డుపల్లి లక్ష్మి,కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఆలకుంట్ల ఝాన్సీ రాణి, ఆలకుంట్ల నాగరత్నం రాజు, ఎల్లయ్య పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మికి ఘన సన్మానం

ప్రజాపక్షం/నూతనకల్ : జిల్లాస్థాయిలో ఉత్తమ మహిళ వ్యాపారిగా అవార్డు అందుకున్న మండల కేంద్రానికి చెందిన భాగ్యలక్ష్మిని ఎంపిడిఓ సునీత సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలువాలని కోరారు. చిన్నస్థాయి వ్యాపారంతో ప్రారంభించి క్రమంగా అభివృద్ధి సాధించి జిల్లాలో ఉత్తమ మహిళ వ్యాపారిగా గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహించిన కుటుంబ సభ్యులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండలంలోని అనాజీపురం గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ అనాజీపురంలో విద్యార్థుల భద్రత దృష్ట్యా అగ్ని ప్రమాదాలు, భద్రతా చర్యలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట అగ్నిమాపక శాఖ అధికారి జానయ్య హాజరై విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం సంబంవించిన సమయంలో ఎలా స్పందించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా రక్షించుకోవాలి అనే అంశాలను ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కోడి లింగయ్యతోపాటు ఫైర్‌సిబ్బంది, ఉపాధ్యాయులు హాజరైనారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండలంలోని చీదేళ్ళ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా పాత్రలు పోషించి అందరిని ఆకట్టుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా పరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి వర్షిత, ప్రధానోపాధ్యాయులుగా కె తేజశ్రీ, ఉపాధ్యాయులుగా డి జ్యోషిత, ఆర్విక, గోపికృష్ణ, అన్వేష్, నిహార్‌బాబు, మణితేజ, సాయిధరణ్, తరుణ్, గోపిచందు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శీలం రాములు, కొప్పుల శోభ, ఆర్తి సరిత పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండలంలో కొండే రాములమ్మ మృతి చెందగా రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కరణలకు ఆర్థికసహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు బండ లింగస్వామి, మోటే మహేష్, నాయకులు మహమ్మద్ నాసర్, గట్క నరసింహ, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి, మోటే లక్ష్మణ్ పాల్గొన్నారు.

లింగమంతుల స్వామి స్మరణతో మారుమోగిన ఎర్రబెల్లి జాతర

కన్నుల పండుగగా స్వామివారి కళ్యాణం

వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

స్వామి జాతరకు మూడవ రోజు సుమారు 70 వేల మందికి పైగా భక్తులు

గుట్ట నుంచి గ్రామ వీధుల వరకు భక్తులతో కిక్కిరిసిపోయింది

ప్రజాపక్షం/నిడమనూరు: ఉమ్మడి నల్లగొండ జిల్లా యాదవులు భక్తిశ్రద్ధలతో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతర సోమవారం వైభవంగా కొనసాగింది. తెల్లవారు జామున జరిగిన లింగమంతుల స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తులకు కనువిందుగా నిలిచింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారి కళ్యాణాన్ని భక్తి పరవశంతో వీక్షిస్తూ లింగ..లింగ.. ఓ లింగ..అంటూ స్వామివారి నామస్మరణతో జాతర ప్రాంగణాన్ని మారుమోగించారు.సోమవారం కావడంతో శివభక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల శిగాలు, బైకాని వారి డోలు వాద్యాలు, వీరబహుళ పిడేల దెబ్బలు,డాల్ కత్తులతో యాదవుల యుద్ధ నృత్యాలు జాతరకు వచ్చిన భక్తులను ఆకట్టుకున్నాయి.జాతర సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ పూజారులు ప్రత్యేక ఆశీర్వాదం అందించారు.స్వామివారికి యాదవులు భక్తిశ్రద్ధలతో పొట్టేలు, మేకపోతులను భారీగా బలిచ్చారు. గుట్టపై నుంచి కిందివరకు భక్తుల రద్దీ కనిపించింది. ఎర్రబెల్లి, జూలకంటి వారి గూడెం గ్రామాల వీధులు భక్తజనంతో కిటకిటలాడాయి. జాతరకు మూడవ రోజు సుమారు 70 వేల మందికి పైగా భక్తులు హాజరైనట్లు అంచనా వేస్తున్నారు.అయితే జాతరకు వచ్చిన భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో నిర్వాహకులు విఫలమయ్యారని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జాతర ప్రాంగణంలో వంటా వార్పు చేసుకునేందుకు సరైన స్థలం లేకపోవడంతో అనేకమంది భక్తులు మొక్కులు చెల్లించుకుని తిరిగి స్వగ్రామాలకు వెళ్లిపోయారు. గతంలో ఆలయ పరిసరాల్లోని పొలాల్లో మెట్టపంటలు ఉండడంతో భక్తులకు ఇబ్బంది ఉండేది కాదు. ప్రస్తుతం వరి సాగు చేయడంతో స్థలం కొరత ఏర్పడిందని తెలిపారు.

గుట్ట వరకు వెళ్లే రహదారులు సరిపోకపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి.ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కాన్వాయ్ కూడా సుమారు అరగంట పాటు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయింది.అయినప్పటికీ భక్తులు ట్రాఫిక్ ఇబ్బందులను సరదాగా తీసుకుంటూ స్వామివారి స్మరణతో ముందుకు సాగారు.మంగళవారం జరిగే మాణిక్యాల దేవి గొర్రెల మంద ప్రవేశ ఘట్టానికి మరింత సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు.

సహృదయ వయోవృద్ధాశ్రమాన్ని సందర్శన

ప్రజాపక్షం/భువనగిరి : జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయ రాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి.మాధవి లత రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. వయోవృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయం తీసుకుంటున్న వయోవృద్ధులతో ముఖాముఖి జరిపి వారికి అందిస్తున్న వసతులపై సమీక్షించి వారికి తగు సంరక్షణ మరియు ప్రభుత్వం నుంచి వచ్చే టువంటి వివిధ పథకాల లబ్ధిని వారికి అందించేలా ఆశ్రమ నిర్వాహకులు చూడాలని తెలియజేశారు. ఆశ్రమంలో వసతులు లేమిని గుర్తించి వాటిపై యాజమాన్యం తగు చర్యలు తీసుకొని తగిన వసతులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు ఆశ్రమ మేనేజర్ రఫీ పాల్గొన్నారు.

భారత ప్రజలపై భారాలు మోపుతున్న మోదీ

ప్రజాపక్షం/రామన్నపేట : ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా పాషవిక దాడిని ఖండించకుండా భారత ప్రజలపై భారాలు మోపుతున్న దేశ ప్రధాని మోడీ వైఖరి సరైంది కాదని, ప్రపంచానికి సమాధానం చెప్పాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. రామన్నపేట సిపిఎం మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆయుధ సంపత్తితో చమురు నిక్షేపాల దేశాలను టార్గెట్‌గా చేసుకొని అమెరికా ఆడిస్తున్న నాటకంలో ఇజ్రాయిల్ ఇరాన్ పై యుద్ధోన్మాదంతో అమాయక జనాలను చంపుతూ ఉంటే విశ్వగురు అని చెప్పుకునే భారత ప్రధాని చోద్యం చూస్తున్నారని, యుద్ధ ప్రభావం భారత ప్రజలపై గ్యాస్ ధర, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్యుడి పై పెను బారాలు మోపుతోందని, భారత ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం చూపుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

కలెక్టర్ అనురాగ్ జయంతి

ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ : రానున్న వేసవి సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. సోమవారం మినీ మీటింగ్ హాల్‌లో జిల్లాలో మంచి నీటి సరఫరా పై ఆర్ డబ్ల్యుయస్, మిషన్ భగీరథ, హెచ్‌యండబ్ల్యూయస్, యస్ఈ పబ్లిక్ హెల్త్ సంబంధిత శాఖల అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావుతో కలసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ మల్లన్న సాగర్ నుండి ఘన్ పూర్ వరకు 210 కోట్లతో మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను కోరారు. త్రాగు నీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీధర ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలలో ఉన్న చేతి పంపులు, సింగల్ ఫేస్ మోటర్లు, త్రీఫేస్ మోటర్లు, ఓపెన్ వెల్స్ అన్నీ కూడా పనిచేసే విధంగా చూసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరాను మెరుగు పర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ యస్.ఈ కృష్ణయ్య, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకరన్, యస్.ఈ పబ్లిక్ హెల్త్ వెంకటేశ్వర్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ బిజియం శశాంక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథక నాణ్యత పర్యవేక్షించాలి

ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ : ఎస్సీ,ఎస్టీ, బి.సి, మైనారిటీ రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నాణ్యతపై ప్రత్యేక అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 691 ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో విధులు కేటాయించిన స్పెషల్ ఆఫీసర్స్ ప్రతిరోజూ సంబంధిత పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి, ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ ప్రకారం వంట జరుగుతోందో లేదో పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద పాఠశాలలు విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ప్రతిరోజు అందించాలన్నారు. ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో వంట సరుకులు, కూరగాయలు, నాణ్యతతో ఉండాలని, వంటగదులు పరిశుభ్రంగా ఉంచడం, తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

ప్రజాపక్షం/రామన్నపేట : నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంని సోమవారం ఆయన నివాసంలో వలిగొండ రామన్నపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దానయ్య గౌడ్, లింగస్వామి, చంద్రయ్య, దామోదర్ రెడ్డి, ముత్యాలు పాల్గొన్నారు.

పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 46 ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 24, గ్రామీణాభివృద్ధి శాఖ 5 మున్సిపాలిటీ 4, హౌసింగ్ 2, సూపర్ డెంటెంట్ ఆఫ్ పోలీస్ 2 డివిజనల్ పంచాయతీ 2 సర్వే ల్యాండ్, జిల్లా సంక్షేమ, యస్‌డిసి, ఈఈ ఇరిగేషన్, ఆర్‌టిసి, విద్యా, రోడ్లు, భవనాలు శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభ రాణి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలాది మంది విద్యావంతులైన నిరుద్యోగ యువతకు పోటీపరీక్షల సన్నద్ధత కోసం జిల్లా వ్యాప్తంగా ఉచిత కోచింగ్‌పై సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఏల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ గ్రూప్ 1,2,3,4, ఎస్ఐ, కాన్స్టేబుల్, ఫైర్ మెన్, జైల్ వార్డెన్, స్కూల్ అసిస్టెంట్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు సరైన శిక్షణా అవకాశాలు లేవని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత కోచింగ్ సెంటర్లు లేక, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను ఆశ్రయిస్తే ఆ కోచింగ్ కేంద్రాల్లోని యాజమాన్యం విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సుద్దాల సాయి కుమార్, కంబాల వెంకటేష్, కందుల మధు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/భువనగిరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని భువనగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి డిగ్రీ కళాశాలలో మహిళా హక్కులు న్యాయపరమైన రక్షణ అనే అంశంపై ప్రముఖ న్యాయ వాది ఎర్రం లక్ష్మి విచ్చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు, పురుషులతో సమానమని మహిళలు అన్ని రంగాల్లో విజయాన్ని సాధించాలని తెలిపారు. ప్రతి పనిలో పురుషులతో సమానంగా ముందుండాలని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మంచి విజయాలు అందుకుని ప్రయాణం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు తోటకూరి రామ కృష్ణ, కనక బాలరాజు, ఎండి అత్తరు ఫరీన్, కూరపాటి స్రవంతి, వల్లస్ అలివేలు, మహిళా లెక్చరర్లు ఎన్.సుధా, సుమలత, సరిత, సంధ్య, మొదలు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

ప్రజాపక్షం/భువనగిరి : యాదగిరి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ప్రముఖ శైవక్షేత్రం కొలనుపాక గ్రామమునకు దేశం నలుమూలల నుండి ఇక్కడికి భక్తులు వస్తుంటారు. ప్రముఖమైన జైన దేవాలయం కలదు. మార్వాడీలు దేశం నలుమూలల నుండి అత్యధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలు తెలంగాణ సాయుధ పోరాటాల గడ్డ అయిన కొలంపాకలో సర్వేనెంబర్ 8 నందు సుమారు 2 ఎకరాల 20 గుంటల భూమి కలదు ఇట్టి భూమి నందు కొలనుపాకలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకష్ మాట్లాడుతూ సంవత్సరం నుండి భూ పోరాటాలు నిర్వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యేకి పాదయాత్రతో వినతి పత్రాలను కూడా అందజేశారు. అదేవిధంగా ఎమ్మార్వోకు తదితర అధికారులందరినికి వినతి పత్రాలు అందజేశారు. ఇప్పటికే తన స్థలం పైన ఆ స్థలంలో అర్హులు అయిన పేదలందరూ గుడిసెలు నిర్మించుకొని ఉండడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, మండల నాయకులు ప్రవీణ్, శంకర్, మధు, కొలనుపాక గ్రామ శాఖ కార్యదర్శి రవి, భూ పోరాట కమిటీ సభ్యులు మోతే భవాని, పార్వతి సంపతి, గడ్డం క్రాంతి, కావడి సంధ్య, కావడి మౌనిక పాల్గొన్నారు.